దిన పత్రిక తొలి సమయం

శనివారం । 13 । జూన్ । 2026

# కొల్లాపూర్‌కు పట్టిన శని మంత్రి జూపల్లి కృష్ణారావు మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



**తొలి సమయం, వనపర్తి జూన్ 12**

మీరు హామీలు అమలు చేస్తే మేము ఎందుకు ప్రశ్నిస్తాం కొల్లాపూర్ మాజీ శాసనసభ సభ్యులు బీరం హర్షవర్ధన్ రెడ్డి మన కష్టాలలో మన వెంట ఉన్న మన కార్యకర్త లను కంటికి రెప్పలా కాపాడుకో : నాగర్ కర్నూలు మాజీ శాసనసభ సభ్యులు మర్రి జనార్ధన్ రెడ్డి కొల్లాపూర్ నియోజకవర్గానికి పట్టిన శని తెలంగాణ రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అని మాజీ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. కొల్లాపూర్ మహబూబ్ ఫంక్షన్ హాల్ లో బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వ నమోదు, పై శుక్రవారం సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతి థిగా మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, కొల్లాపూర్ మాజీ శాసనసభ సభ్యులు బీరం హర్షవర్ధన్ రెడ్డి , నాగర్ కర్నూలు మాజీ శాసనసభ సభ్యులు మర్రి జనార్ధన్ రెడ్డి హాజరయ్యారు. ఈ సమావే శంలో మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ వనపర్తి జిల్లా ప్రజలు మాకు ఒక్కసారే అవకాశం ఇస్తే వనపర్తి జిల్లాను రూపురేఖలు మార్చి చూపించాం కానీ కొల్లాపూర్ ప్రజలు మీకు ఎన్నిసార్లు అవకాశం ఇచ్చిన అభివృద్ధి పై మీకు చిత్తశుద్ధి లేదని ఆయన అన్నారు. మాట్లాడితే గత పాలకులు అని మాట్లాడే మంత్రి జూపల్లి కృష్ణారావు ఏ పార్టీ అధికా రంలో ఉంటే ఆ పార్టీలో మీరే కదా అధికారంలో ఉన్నది అని ఆయన విమర్శించారు. గతంలో వారు మాజీ తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి కేసీఆర్ గురించి వారు చేసిన అభివృద్ధి గురించి మాట్లాడిన వీడియో చూపి స్తూ ప్రజలను ఎలా మభ్యపెట్టి ఏ పార్టీ అధికా రంలో ఉంటే ఆ పార్టీలో గత పాలకులు అని మాట్లాడే నాయకులు గతంలో కూడా వారే కదా అధికారంలో ఉన్నది అని ఆయన ఆరోపిం చారు. ఓటుకు నోటు కేసులో అడ్డాగా గొరికిన దొంగలే ఈ రోజు సీఎం గా ఉన్నారు సోషల్ మీడియాలో పోస్టులు పెడితే కేసులకు భయపడే పరిస్థితి లేదని ఆయన చెప్పారు. క్షేత్రస్థాయిలో బీఆర్ఎస్ పార్టీ బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్క నాయకుడు కార్యకర్తలు పని చేయాలని ఆయన సూచించారు. 2002 తర్వాత ఇప్పుడు ఓటర్ లిస్ట్ సవరణ జరుగుతుంది దీనిని జాగ్రత్తగా చూడాలి అర్హులైన ఓటర్ల పేర్లు తొలగించకుండాచూసుకోవాలని ఆయన సూచించారు. అనంతరం కొల్లాపూర్ మాజీ శాసనసభ సభ్యులు బీరం హర్షవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలు 420 హామీలు ఏమయ్యాయి అని ప్రశ్నిస్తే అక్రమ కేసులు మీరు హామీలు అమలు చేస్తే మేము ఎందుకు ప్రశ్నిస్తాం అని ఆయన అన్నారు. కొల్లాపూర్ నియోజక వర్గంలో అక్రమ ఇసుక రవాణా జరుగుతుందని అడ్డుకున్న కార్యకర్తలపై కేసులు నమోదు చేస్తున్నారు అని ఆయన విమర్శించారు. బీఆర్ఎస్



కార్యకర్తలను అనవసరంగా పోలీస్ స్టేషన్లో తీసుకెళ్లి కొడుతున్న దాఖలాలు ఈ సందర్భంగా గుర్తుయూ చేస్తున్నాం అని ఆయన అన్నారు. ఈరోజు నా తమ్ముళ్ళపైన అక్రమ కేసులని సోషల్ మీడియాలో పోస్టులు పెడితే బెదిరించడం చేస్తున్నారో ప్రతిదీ గుర్తు పెట్టుకుంటాం వడ్డీతో సహా తిరిగిచెల్లించే బాధ్యత నాదిఅని ఆయన అన్నారు. మీరు పార్టీలు మారండి పార్టీలు మారకపోతే మీపై కేసులు పెడతాం అని భయాందోళనకు గురిచేసిన ఎలాంటి అధైర్య పడకుండా గులాబీ జెండాను హర్షన్న ను అంటిపెట్టుకొని ఉన్న ప్రతి కార్యకర్తను నా గుండెల్లో పెట్టుకొని చూసుకునే బాధ్యత నాది అని ఆయన



చెప్పారు. ఇప్పుడున్న నాయకులు వాళ్లు చేసిన అభివృద్ధి కి దీటుగా మనం కరోనాతో ఇబ్బందిపడిన పరిపాలించిన రెండున్నర సంవత్సరాలలోనే ఎంతో అభివృద్ధి చేసి చూపెట్టాంఅని ఆయన అన్నారు. కాంగ్రెస్ అక్రమా లను అవినీతిని గ్రామ గ్రామాన ప్రజలకు వివరించండి రాబోయే రోజులు బీఆర్ఎస్ పార్టీవే అని ఆయన అన్నారు. అనంతరం నాగర్ కర్నూలు మాజీ శాసనసభ సభ్యులు మర్రి జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ మాట్లాడుతూ ఈ రోజు నా తమ్ముడు హర్ష నీకు ఒక మాట చెప్తా మనం ఓడిపోయిన పర్లేదు ఈరోజు మన కష్టాలలో మన వెంట ఉన్న మన కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకో అని ఆయన చెప్పారు. కొల్లాపూర్ బీఆర్ఎస్ కార్యకర్తల ధైర్యానికి నేను సెల్యూట్ చేస్తున్నాను అని ఆయన పేర్కొన్నారు. అక్రమ కేసులు బనాయించి పోలీసు బండి పొద్దుగాల మీ ఇంటి ముందు వచ్చిన నా జెండా బీఆర్ఎస్ మా నాయకుడు, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అని నిలబడ్డ మీ ధైర్యానికి మీరు ఎన్ని కేసులు పెట్టుకుంటే పెట్టుకోండి వచ్చేది మా ప్రభుత్వం కెసిఆర్ గారి సర్కారే అన్న మీ ధైర్యానికి నా సెల్యూట్ అని ఆయన అన్నారు. ఒకప్పుడు నేను కొల్లాపూర్ వస్తే తెల్ల బట్టలు వేసుకున్నోళ్లు చాలామంది కనబడ్డారు ఇవాళ చూస్తే చాలా తక్కువ మంది కనిపిస్తున్నారు అని ఆయన గుర్తు చేశారు. ఎక్కడ పోయారు వారు ఇక్కడికి వచ్చారు చేసుకోవాల్సింది చేసుకున్నారు హర్ష ను ఎంత బద్నాం చేయాలనో అంత చేసి మల్ల ఇంకో పార్టీకి పోయారు అని ఆయన అన్నారు. వాళ్లు సీజన్ పక్షులు లాగా ఎక్కడ వాతావరణం చల్లగా ఉంటే అక్కడ వాలిపోతారుఅని ఆయన అన్నారు. ఈ సమావేశంలో మాజీ స్పోర్ట్స్ చైర్మన్ వెంకటేశ్వర్ రెడ్డి గారు,ఇంచార్జ్ మెట్టు శ్రీనువాస్, మాజీ ప్రజా ప్రతినిధులు, వివిధ గ్రామాల సర్పంచులు, కొల్లాపూర్ నియోజకవర్గం బీఆర్ఎస్ నాయకులు ,కార్యకర్తలు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.